క్లుప్తంగా

గ్యాస్ స్టవ్ బహూకరణ



ఆలయ అధికారులకు గ్యాస్ స్టౌవ్‌ను అందజేస్తున్న దాతలు

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి అన్న దాన ట్రస్ట్‌కి గ్రామానికి చెందిన నూలు వీర బాబు దంపతులు సుమారు రూ.8 వేలు విలువ చేసే గ్యాస్ స్టవ్‌ను బహూకరించారు. గ్యాస్ స్టౌవ్‌ను ఆలయ పర్యవేక్షణాధికారి కటారి శ్రీనివాసరాజుకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఆలయ సహాయ కమిష నర్, కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనా రాయణ సత్కరించారు.

నేడు షిరిడీ సాయి మహా అన్నసమారాధన

యానాం: యానాంలో కొలువైన షిరిడీ సాయిబా బా వారి ఆరాధనోత్సవాల ముగింపును పురస్క రించుకుని ఆదివారం మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు షిరిడీ సాయి ధార్మిక ప్రచార కమిటీ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. షిరిడీ సాయి మహాస మాధి శతాబ్ది ఉత్సవాలు, 30వ ఆరాధనా మహో త్సవాలను ఈ నెల 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా రైస్‌మిల్లర్లు, స్వీటుషాపుల యాజమాన్యాలు, కాయగూరల వర్తకులు, కిరాణా షాపుల వర్త కులు, భక్తుల సహకారంతో మహా అన్నసమా రాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కావున భక్తులంతా తరలివచ్చి బాబా ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలంటూ వినతి



జిల్లా పంచాయతీ అధికారి శాంతలక్ష్మికి వినతి పత్రం ఇస్తున్న పేరూరు యువకులు

అమలాపురం రూరల్: మండలంలోని పేరూరు గ్రామంలో నెలకొన్న సమస్యల పరి ష్కారం కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి శాంతలక్ష్మికి గ్రామ ప్రజలు శనివారం వినతి పత్రం అందజేశారు. సక్రమంగా డ్రైనేజీ సదు పాయం లేకపోవడంతో నీరు ఎక్కడికక్కడ స్తం భించిపోతుందని ఎం.శివ, ఎం.శివరాజు, కె.శ్రీధర్, కె.గంగాభవానీలు డీపీవోకి వివరిం చారు. డ్రైనేజీ సదుపాయాలు లేని లేఅవుట్లకు అనుమతులు ఇవ్వడం వల్ల వర్షపు నీరు నిలిచి పోయి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. డీపీవో స్పందిం చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



కామనగరువులో రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు తదితరులు

అమలాపురం రూరల్: పల్లె పండుగ కార్యక్రమం లో భాగంగా మండలంలోని కామనగరువు గ్రామ పరిధి రాజులపూడి వెంకటేశ్వరరావు కాల నీలో నూతన రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అయి తాబత్తుల ఆనందరావు శనివారం శంకుస్థాపన చేశారు. రెడ్డిపల్లి, చిందాడగరువు గ్రామాల్లో రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. కార్య క్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, ఎంపీడీఓ ఉండ్రు బాబ్జిరాజు, సర్పంచ్‌లు నక్కా అరుణకుమారి, కరాటం ప్రసన్న ప్రవీణ్, పానాకల గణేష్, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, ఎంపీటీసీ సత్తి ఆదిల క్ష్మి, మాజీ సర్పంచ్ రాజులపూడి భీముడు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, మెట్ల రమణబాబు, మల్లుల పాలయ్య, కార్యదర్శి రుద్రరాజు సూరప రాజు, నల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అల్లవరం: పల్లె పండుగ కార్యక్రమంలో భాగం గా ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించ నున్న సీసీ రోడ్డు, డ్రైనేజీలకు ఎమ్మెల్యే అయి తాబత్తుల ఆనందరావు శనివారం శంకుస్థాపన చేశారు. తాడికోనలో రూ.12 లక్షలు, గూడా లలో రూ.12 లక్షలు, కోడూరుపాడులో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేయనున్నామని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దాకా రపు చిరంజీవిరావు, నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు, సాధనాల వెంకట సూర్యనాగమణి, డి.సత్తిబాబురాజు, ఎంపీడీఓ కృష్ణమోహన్, కార్యదర్శులు, పాల్గొన్నారు.

వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

అయినవిల్లి: మండలంలోని నల్లచెరువులో వేంచే సిన అలివేలు మంగ, పద్మావతి సమేత వేంకటే శ్వరస్వామివారి ఆలయంలో స్వామివారి దర్శనం కోసం శనివారం భక్తులు పోటెత్తారు. స్వామికి ఆలయ వేదపండితుల ఆధ్వర్యంలో తెల్లవారుజామున తోమాల సేవ, అర్చన, నైవే ద్యం, నక్షత్ర హారతి, కుంభ హారతి వంటి విశేష పూజలు చేశారు. వేదపండితులు స్వామికి తులసి పూజ చేశారు. స్వామిని వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

డ్రెయిన్ల ఆధునీకరణ.. కలేనా!

- ప్రధాన డ్రెయిన్లలో పేరుకుపోయిన పూడిక
- ఆందోళనకు గురవుతున్న అన్నదాతలు



గుర్రపుడెక్కతో నిండిపోయిన పాత సమనస మీడియం డ్రెయిన్



ఆక్రమణకు గురవుతున్న కూనవరం మేజర్ డ్రెయిన్

ఉప్పలగుప్తం: ఈ ఏడాది ఖరీఫ్ సాగు కత్తి మీద సాములా తయారైంది. రెక్కాడితే గానీ డొక్కాడని రైతన్నలు అప్పులు చేసి సాగు చేస్తుంటే ప్రకృతి సహకరించక అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సాగు ఆరంభం నుంచి ఎడతెరిపి లేని వర్షాలు, వరదలు సంభవిస్తూనే ఉన్నాయి. మేజర్, మీడియం, మైనర్, రెవెన్యూ డ్రెయిన్లలో గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ముంపు నీరు దిగక అన్న దాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. అందుకే కొద్ది పాటి వర్షానికే ప్రధాన డ్రెయిన్లు సైతం నదులను తలపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ప్రస్తుతానికి డ్రెయిన్ల ఆధునీకరణపై దృష్టి పెట్టకపోవడంతో కర్షకులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.

ప్రతిపాదనలకే పరిమితం

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో ప్రధాన డ్రెయిన్ల పరిధిలో 34 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. రెవెన్యూ, మైనర్, మీడియం డ్రెయిన్ల నుంచి ప్రధాన డ్రెయిన్‌లోకి చేరిన ముంపు నీరు ఉప్పలగుప్తం మండలంలోని కూనవరం మేజర్ డ్రెయిన్, అల్లవరం మండలం లోని వాసాలతిప్ప డ్రెయిన్ల గుండా ముంపునీరు సముద్రానికి చేరాల్సి ఉంటుంది. వీటికి అనుసం ధానంగా ఉన్న రంగరాజుకోడు మీడియం డ్రెయి న్‌ను గత ప్రభుత్వ హయాంలో రూ.94 లక్షలతో కూనవరం మేజర్ డ్రెయిర్ వరకూ పూడికలు తీయించారు. దీంతో పాటు నార్త్ పీకలేరు డ్రెయిన్ సైతం ఆధునీకరించారు. అల్లవరం మండలంలో చుంచులా, బెండానార్త్, శిరగట్లపల్లి డ్రెయిన్లు అమలాపురం-అల్లవరం మండలాల్లో విస్తరించి ఉన్న సంఘం పుంత డ్రెయిన్లను ఆధునీకరించారు. అమలాపురం మేజర్ డ్రెయిన్(దసరా బుల్లోడు కోడు), ఓల్డ్ సమనస, న్యూ సమనస, గొరగన మూడి, రాచకోడు, ఉత్తర పీకలేరు, పాయకరావు కోడు మీడియం, మైనర్ డ్రెయిన్లలో గుర్రపుడెక్క, తూడు వంటి పూడికలు అధికంగా పేరుకుపో యాయి. వీటితో పాటు కొన్ని చోట్ల డ్రెయిన్లు ఆక్ర మణలకు గురై క్షీణించిపోతున్నాయి. అదే విధంగా అల్లవరం మండలంలోని కుమ్మరికాలువ, లోయర్ కౌశిక, కుమ్మరికాలువలోకి కలుస్తున్న దేశికోడు డ్రెయిన్లో గడ్డి, తూటు విపరీతంగా పెరిగిపోవటం తో గతంలో అధికారులు కలుపు మందులు చల్లి కొద్దిపాటిగా నివారించినా పూర్తిగా తవ్వకాలు చేపట్టకపోవడంతో మళ్లీ యథాస్థానంలో దర్శనమి స్తున్నాయి.

వీటికి తోడు రెవెన్యూ డ్రెయిన్‌లలో పేరుకుపో యిన చెత్త చెదారాలు ప్రకృతి వైపరీత్యాలు సంభ వించినప్పుడు యంత్రాలతో రైతులు కదిపితే గానీ నీరు దిగని పరిస్థితి కనిపిస్తుంది. ప్రధానడ్రెయిన్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగిస్తే గాని ముంపునకు మోక్షం లభించదు. ముంపు సమస్య ఎదురైనా ప్రతిసారి అధికారులు డ్రెయిన్ల ఆధునీక రణకు ప్రతిపాదనలు పంపిస్తున్నామని చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం జరగడం లేదు. రెవెన్యూ, మైనర్, మీడియం, మేజర్ డ్రెయిన్లపై దృష్టి సాగిస్తేనే ప్రస్తుత ఖరీఫ్ పంట చేతికందు తుందని రైతులు చెబుతున్నారు.

పదే పదే ముంపు సమస్య



నేను మూడు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాను. ఇటీవల కురిసిన వర్షాలకు చేలలో నీరు అధికంగా చేరుతుంది. డ్రెయి న్లను ఆధునీకరించక పదే పదే పంట పొలాలు ముంపుబా రిన పడుతున్నాయి. ఇప్పటికే భారీ వర్షాల కారణంగా ఖరీ ఫ్‌లో సగం పంట దెబ్బతింది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

– యిళ్ల కృష్ణ, రైతు, భీమనపల్లి, ఉప్పలగుప్తం మండలం

డ్రెయిన్లను ఆధునీకరించాలి



ఏటా వచ్చే ముంపుతో వ్యవసాయం దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. ఉప్పలగుప్తం మండలంలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 1,200 ఎకరాల్లో నారుమడి దెబ్బతింది. 1,800 ఎకరాల్లో వరి ముంపునకు గురవ్వడంతో రైతులు ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. రెవెన్యూ, మైనర్, మీడియం, మేజర్ డ్రెయిన్లను ఆధునీకరించాలి.

– జి.కుమార్‌బాబు, వ్యవసాయాధికారి, ఉప్పలగుప్తం మండలం

బీమాతో ప్రతి కుటుంబానికి భరోసా



తాళ్లరేవులో జనసురక్ష కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరిస్తున్న యూనియన్ బ్యాంకు ప్రతినిధులు

తాళ్లరేవు: బీమాతో ప్రతి కుటుంబానికి భరోసా లభి స్తుందని యూనియన్ బ్యాంక్ కాకినాడ రీజియన్ చీఫ్ మేనేజర్ ఎం.విశ్వనాథం అన్నారు. శనివారం స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనంలో జన సురక్ష ప్రచారంలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏడాదికి రూ.20 ఇన్సూరెన్స్‌గా చెల్లించడం ద్వారా పాలసీ తీసుకున్న వ్యక్తి ఏదైనా ప్రమాదానికి గురైతే రూ.2 లక్షల బీమా అందజేస్తామన్నారు. ప్రజలు ప్రధాన మం త్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవ న్‌జ్యోతి బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో జనసురక్ష కార్యక్రమం, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కల్పించే కరప త్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూని యన్ బ్యాంక్ ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్, ఎఫ్ఎ ల్‌సీసీ కోఆర్డినేటర్ పి.అప్పిరెడ్డి, ఎఫ్ఎల్‌సీసీ ఆఫీసర్ విజయలక్ష్మి, తాళ్లరేవు బ్రాంచ్ మేనేజర్ పి.లోవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బ్రాందీ షాపును వ్యతిరేకిస్తూ నిరసన



భట్లపాలెంలో బ్రాందీ షాపును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

అమలాపురం రూరల్: మండలంలోని ఇందుపల్లి పరి ధిలో భట్లపాలెం కౌశిక్ వద్ద బ్రాందీ షాపు ఏర్పాటు చేయొద్దంటూ గ్రామస్తులు అడ్డుకుని నిరసనకు దిగారు. గ్రామస్తుల ఆందోళనకు విద్యార్థులు మద్దతు పలికారు. నిత్యం పాఠశాలలు, ఇంజినీరింగ్ కళాశా లకు వెళ్లే రహదారి పక్కన బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు వస్తాయని విద్యార్థులు అన్నారు. బ్రాందీ షాపును ఏర్పాటు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళకారులతో చర్చించారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురి అరెస్ట్



గంజాయి విక్రేతలను అరెస్ట్ చేసిన క్రైమ్ పోలీసులు, చిత్రంలో ఎస్పీ రాజశేఖరన్

యానాం: నియోజకవర్గ పరిధిలో గంజాయిని విక్రయిస్తున్న నలుగురు యువకులను అరెస్ట్ చేసి నట్లు ఎస్పీ రాజశేఖరన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక రీజెన్సీ స్కూల్‌కు వెళ్లే దారిలో నలుగురు యువ కులు గంజాయిని విక్రయిస్తుండగా క్రైమ్ టీమ్ దాడి చేసి పట్టుకుందన్నారు. యానాం ఫెర్రీ రోడ్డుకు చెందిన సంగాడి మహేష్‌బాబు, తాళ్ల రేవు మండలం సీతారామపురానికి చెందిన గెద్దం రాజు, అయ్యన్ననగర్‌కు చెందిన పెసింగి నాని, పెనుపోతు విజయదుర్గా వరప్రసాద్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను యానాం సబ్‌కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించారన్నారు. నిందితులు నలుగురూ 21 నుంచి 25 ఏళ్లలోపు వారేనని చెప్పారు. సమావే శంలో సీఐ షణ్ముగం, ఎస్ఐ మురుగనందమ్ పాల్గొన్నారు.

కనకాలపేట డంపింగ్‌యార్డును తొలగించాలి



డంపింగ్‌యార్డు వద్ద కనకాలపేట గ్రామస్తుల నిరసన

యానాం: యానాం నియోజకవర్గ పరిధిలోని కనకా లపేట గ్రామానికి చేర్చి ఉన్న డంపింగ్‌యార్డును తొలగించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు శని వారం నిరసన వ్యక్తం చేశారు. వెంటనే డంపింగ్‌యా ర్డును తొలగించాలని గ్రామ యువకులు, పెద్దలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకాలపేట డంపింగ్‌యార్డు కారణం గా తామంతా అనారోగ్యం బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసనతో ఊపిరితిత్తుల సమస్యలను ఎదుర్కొంటున్నామని, ఈ సమస్యపై గతంలో ఎన్నో సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా స్పందిచండం లేదన్నారు. రోజురోజుకూ పట్టణం లోని వందల టన్నుల చెత్తనంతా డంపింగ్‌యార్డుకు తరలిస్తుండటంతో కొండలా పేరుకుపోతుంద న్నారు. కార్యక్రమంలో కోన సత్తియ్య, కోన సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర గోతులను పూడ్చాలని నిరసన



యానాం ముఖద్వారం వద్ద గోతుల వద్ద యువకుల నిరసన

యానాం: బైపాస్ రహదారి నుంచి యానాం పట్ట ణంలోకి వచ్చే ముఖద్వారం వద్ద ఉన్న రహదారి గోతులతో ప్రమాదకరంగా మారిందని, తక్షణం గోతులను పూడ్చాలని కోరుతూ శనివారం బ్లాక్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్దాని దినేష్ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ ఎత్తున గోతులు ఏర్పడటంతో వాటిలో వర్షపునీరు చేరి చెరువులను తలపిస్తున్నా యన్నారు. బైపాస్ నుంచి నల్ల చెరువు వరకూ ఉన్న రహదారి ఆంధ్రా ప్రాంతానికి చెందినదైనా ఆ దారి అభివృద్ధి చేసేలా యానాం పాలనా యంత్రాంగం గతంలో తీసుకుందన్నారు. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేయాలని కోరారు. కార్య క్రమంలో శ్రీమంతుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

త్రిరత్న బుద్ధ విహార్‌లో బుద్ధ పూజ



బుద్ధ విహార్‌లో పూజలు చేస్తున్న బౌద్ధ భిక్షువు బంతేజీ, మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు తదితరులు

అమలాపురం రూరల్: స్థానిక త్రిరత్న బుద్ధవిహా ర్‌లో నాగ్‌పూర్ బౌద్ధ భిక్షువు బంతేజీ శనివారం ధ్యాన కార్యక్రమంలో పాల్గొని బుద్ధ పూజ, ధ్యాన యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిరత్న బుద్ధ విహార్ రూప శిల్పి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ నాగ్‌పూర్ దీక్ష భూమికి వెళ్లినవారు అదృష్టవంతులన్నారు. త్రిరత్న బుద్ధ విహార్ నుంచి బౌద్ధ ప్రచారానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. దీక్ష భూమిని సందర్శించిన వారిని ఆయన పంచశీల కండువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బుద్ధ విహార్ అధ్యక్షుడు నాగాబత్తుల ప్రసా దరావు, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రామ్ బోధి కాశి, ములపర్తి సత్యనారాయణ, ఈవీవీ సత్య నారాయణ, కాశీ వెంకట్రావు, ఉండ్రు శ్యామల రావు, దోనిపాటి నాగేశ్వరరావు, గోసంగి ఆనంద రావు, జల్లి శ్రీనివాసరావు, కోడూరు రామ్మూర్తి, జల్లి రంగారావు, బొంతు బాలయోగి, వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అట్లతద్దె

- ఆటపాటలతో సందడి చేసిన యువతులు
- గౌరీ పూజలు చేసిన మహిళలు

అమలాపురం టౌన్: అట్లతద్దోయ్ ఆరట్లోయ్.. ముద్ద పప్పోయ్ మూడట్లోయ్ అంటూ పాటలు పాడుతూ అమలాపురంలో మహిళలు, ముఖ్యంగా కొత్తగా పెళ్లైన యువతులు శనివారం సాయంత్రం సందడి చేశారు. పంట కాల్వ వద్దకు వెళ్లి గౌరీ దేవి పూజలు, ముత్తయిదువులకు వాయనాలు అందజే యడం, ఊయల ఊగడం, గోవులకు పూజలు చేస్తూ మహిళలు కనిపించారు. పట్టు చీరలు కట్టి తద్దె పూజలను సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా చేశారు. తెల్లవారు జాము నుంచి మొదలైన తద్ది రాత్రి పొద్దుపోయాక నింగిలో చుక్కను చూసి ముగించారు. అమలాపురం పట్టణం మీదుగా ప్రవ హించే ప్రధాన పంట కాల్వ వెంబడి ఉన్న గౌరీ పూజలతో మహిళలు కిటకిటలాడారు. వర్షాల కారణంగా రాత్రి బాగా పొద్దుపోయినా నింగిలో చంద్రుడు, చుక్కలు కనిపించక మహిళలు ఎదురు చూస్తూనే ఉన్నారు.

తాళ్లరేవు: ఆడపడుచులంతా అట్ల తద్దె పండగను శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహా లతో జరుపుకున్నారు. స్త్రీలు సౌభాగ్యం కోసం చేసే ఈ వ్రతాన్ని మహిళలు అత్యంత కీలకమైనదిగా భావించి పూజలు చేశారు. తెల్లవారుజామునే లేచి ఆహారం తిన్న అనంతరం రోజంతా కటిక ఉప వాసం చేసి, షోడశోపచారాలతో గౌరీదేవిని పూజిం చారు. ముత్తైదువులకు తాంబూలాలు, వాయనాలు సమర్పించారు. ఊయల ఊగుతూ, పాటలు పాడుతూ పల్లె ప్రాంతాల్లో యువతులు, వివాహి తులు సందడి చేశారు. పంట కాలువల వద్ద, గోదావరి నదీతీరంలో సంప్రదాయ పద్ధతిలో నీళ్లగౌరమ్మకు పూజలు జరిపారు. అలాగే గోవు చుట్టూ ప్రదక్షిణలు చేసి గోపూజలో పాల్గొన్నారు. ఆలయాలకు వెళ్లి అమ్మవార్లను దర్శించుకున్నారు.

యానాం: తెలుగువారి ముఖ్యమైన పండగల్లో ఒక టైన అట్లతద్దె పర్వదినాన్ని పురస్కరించుకుని శని వారం స్థానిక గౌతమీగోదావరి ఒడ్డున గౌరీపూజల కోసం అధికసంఖ్యలో మహిళలు తరలిరావడంతో తీరప్రాంతం సందడిగా మారింది. ఈ సందర్భంగా యువతులు, మహిళలు ఆనందోత్సాహాలతో అట్ల తద్దె పండగను నిర్వహించారు. లలిత సహస్ర నామం, గౌరీ అష్టోత్తరంతో చామంతి, తులసిదళా లతో పూజలు చేశారు. యానాం పరిసర ప్రాంతాల నుంచి తీరానికి అధికసంఖ్యలో మహిళలు తరలిరా వడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కాట్రేనికోన: అట్ల తద్దె సందర్భంగా శనివారం మహిళలు గౌరీ పూజలను అత్యంత భక్తిశద్దలతో నిర్వహించారు. మహిళలు వేకువజామునే నిద్ర లేచి పెరుగు, గోంగూర పచ్చడితో భోజనం చేసి సాయంత్రం వరకూ ఉపవాసం ఉన్నారు. అనం తరం ఆటపాటలతో సందడి చేశారు. సాయం సం ధ్య వేళ పంట కాలువలు, గోదావరి తీరాలకు వెళ్లి మట్టితో గౌరమ్మ ప్రతిమను చేసి పసుపు కుం కుమ, పువ్వులు, పండ్లు, అట్లు తాంబూలం పెట్టి పూజలు చేశారు.



తాళ్లరేవు పంట కాలువ వద్ద నీళ్ల గౌరమ్మకు పూజలు చేస్తున్న మహిళలు



యానాంలో గోదావరి వద్ద గౌరీ పూజలు చేస్తున్న మహిళలు



తిమ్మాపురంలో పంట కాలువ వద్ద పూజలు చేస్తున్న మహిళలు



అట్ల తద్దె సందర్భంగా వాయినాలు అందుకుంటున్న మహిళలు

కోరంగి పంచాయతీలో 230 పనుల గుర్తింపు



కోరంగి గ్రామసభలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి రమణ

తాళ్లరేవు: మండల పరిధిలోని కోరంగి పంచాయ తీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేయబోయే 230 పనులను గుర్తించినట్లు పంచాయతీ కార్యదర్శి వీజేవీ రమణ తెలిపారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాల యంలో సర్పంచ్ పెయ్యల మంగేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పం చాయతీ కార్యదర్శి మాట్లాడుతూ 172 ఫీల్డ్ చానల్స్, 20 మట్టి రోడ్లు, ఆరు కచ్చా డ్రెయిన్‌లు, ఆరు చెరువుల్లో పూడికలు, 18 ప్రభుత్వ స్థలాల నిర్వహణ, ఎనిమిది గోకులాలకు సంబంధించి పనులను చేసేందుకు చర్యలు చేపడుతున్నామ న్నారు. కార్యక్రమంలో నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, ఎన్ఆర్‌ఈజీఎస్ ఏపీఓ టి.తేజస్వి, సిబ్బంది పాల్గొన్నారు.

భూసర్వేకు 40 అర్జీల స్వీకరణ



సన్నవిల్లిలో భూసర్వే అభ్యంతరాలు స్వీకరిస్తున్న తహసీల్దార్ దివాకర్

ఉప్పలగుప్తం: గతంలో జరిగిన భూ రీసర్వేపై సన్న విల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామ సభలో 40 మంది నుంచి అభ్యంతరాలు స్వీకరిం చినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. కార్యక్రమం లో సర్పంచ్ చిక్కం జంగమయ్య, తహసీల్దారు వీఎస్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

21న న్యాయశాఖ కార్యదర్శి పర్యటన

యానాం: పుదుచ్చేరికి ఆవల ఉన్న రీజియన్లలో వివిధ ప్రభుత్వ శాఖల కార్యదర్శులు నెలలో ఒకసా రైనా పర్యటించి తనకు నివేదిక సమర్పించాలన్న ఎల్జీ కె.కైలాష్‌నాథన్ ఆదేశాల మేరకు ఈ నెల 21న పుదుచ్చేరి న్యాయశాఖ కార్యదర్శి డాక్టర్ ఎల్ఎస్ సత్యమూర్తి యానాంలో అధికారికంగా పర్యటించ నున్నారని ఆర్ఏఓ మునిస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 21న పుదుచ్చేరి నుంచి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకుంటారని అనంతరం అక్కడ నుంచి యానాం వస్తారన్నారు. 22న అధికారులతో సమావేశం నిర్వహిస్తారన్నారు.

సమస్యలపై అధికారులతో సమావేశం

యానాం: నియోజకవర్గ పరిధిలోని పలు సమ స్యలు, అభివృద్ధి పనుల నిర్వహణ తదితర అం శాలపై చర్చించేందుకు శనివారం స్థానిక ఆర్ఏఓ చాంబర్‌లో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 4న తీసుకున్న నిర్ణయం ప్రకారం నియోజకవర్గ పరిధిలో 7 ప్రభుత్వ పాఠశాలలను స్మార్ట్ స్కూల్స్‌గా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. దీని ప్రకారం ఆయా స్కూల్స్‌లో అయిదేసి చొప్పున స్మార్ట్ తరగతి గదులను ఏర్పాటు చేయాలని, బుధవారం నాటికి టెండర్లు పిల వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. సీఎస్ఆర్ ఫండ్‌లో ఉన్న 17 పనులకు సైతం అదేరోజున టెండర్లు పిలుస్తారన్నారు. శాయ్‌స్పోర్ట్స్ హాస్టల్, మెట్టకూరు గ్రామ అభివృద్ధి పనులు, అయ్యన్నన గర్ డ్రెయినేజీ పనులు, ఇందిరాగాంధీ మార్కెట్‌కు సంబంధించిన పనులకు అనుమ తులు త్వరలోనే వస్తాయన్నారు. సీఎస్ఆర్ ఫండ్ ద్వారా 20 పనులను ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో ఆర్ఏఓ మునిస్వామి, పీడబ్ల్యూడీ అధికారులు పాల్గొన్నారు.